మైనార్టీల సంక్షేమానికి కృషి: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ నాగరాణి అన్నారు. కలెక్టరేట్‌లో మైనార్టీ సంఘాల ప్రతినిధులతో గురువారం ఆమె సమావేశమయ్యారు. మతపరమైన సామాజిక భవనాల నిర్మాణాలకు స్థలాలు కేటాయించి, నిధులు మంజూరు చేయాలని క్రిస్టియన్, ముస్లిం, జైనుల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. నూతన శ్మశాన వాటికలకు స్థలాలు చూపాలని విన్నవించారు. కలెక్టర్ స్పందిస్తూ.. ప్రభుత్వం నుంచి అందాల్సిన రాయితీలను సత్వరం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

✦ అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లో ఓటు నమోదుపై గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, వివిధ కళాశాలల ప్రతినిధులతో సమావేశమయ్యారు.

✦ విద్యా ప్రమాణాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యా శాఖాధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు. అవసరమైతే

అధికారులతో సమావేశమైన నాగరాణి

మెనూలో మార్పులు చేయాలని సూచించారు.

ఆడ పిల్లల నిష్పత్తి పెంపుపై అవగాహన

ఆడ పిల్లల నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో... వారి సంఖ్యను పెంచడానికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో ఎస్పీ నయీం అస్మితో కలిసి గురువారం అధికారులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ... జిల్లాలో 15 ప్రభుత్వ, 131 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. క్రమం తప్పకుండా రికార్డులు తనిఖీ చేసి నివేదిక అందజేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పల్లె సిగలో ప్రగతి మల్లె!

పాలకొల్లు, న్యూస్‌టుడే

ఒకప్పుడు పంచాయతీ ప్రెసిడెంట్ అంటే పల్లెల్లో ఉండే గౌరవం అంతాఇంతా కాదు. వైకాపా ప్రభుత్వ పుణ్యమాని ఉమ్మడి జిల్లాలో కొందరు పంచాయతీ సర్పంచులమని చెప్పుకోవడానికి కూడా సిగ్గుపడే రోజులు గత అయిదేళ్లలో కొనసాగాయి. పంచాయతీల ఖాతాలో చిల్లిగవ్వ లేకుండా చేసి పూచిక పుల్ల విలువ చేసే పనికూడా గ్రామాల్లో చేయలేని దుస్థితికి దిగజార్చారు. కూటమి ప్రభుత్వం పూర్వవైభవాన్ని తీసుకొచ్చేలా పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేసింది. కొన ఊపిరితో ఉన్న పల్లెపాలనకు కొత్త ఊపిరిపోస్తూ జవజీవాలు కల్పించింది. అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పంచాయతీలకు నిధులు కేటాయించడాన్ని ఉమ్మడి జిల్లాలోని పాలకవర్గాలు స్వాగతిస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీలకు నిధులు అందనున్నాయి. ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాకే రూ.24 కోట్లు ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయి.

ఉమ్మడి జిల్లాలో మొత్తం పంచాయతీలు- 956
మంజూరైన ఆర్థిక సంఘం నిధులు రూ. 64.85 కోట్లు

దక్కిన గౌరవం ఇది..

అయిదేళ్ల వైకాపా పాలనలో అస్తవ్యస్తంగా మారిన పంచాయతీ వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం శుభసూచికం. సర్పంచులకు, స్థానిక సంస్థలకు దక్కిన గౌరవం ఇది. అయిదేళ్లపాటు నిరంతర పోరాటం చేసినా.. వైకాపా ప్రభుత్వం సర్పంచులకు కనీస గౌరవం ఇవ్వలేదు. మళ్లీ పునర్వైభవం వచ్చేలా సీఎం చంద్రబాబు ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేయడంతోపాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తీసుకుంటున్న శ్రద్ధ ప్రశంసనీయం.

- కడలి గోపాలరావు, ఉమ్మడి జిల్లా సర్పంచుల ఛాంబర్ జిల్లా అధ్యక్షుడు

రైళ్లు పాక్షిక రద్దు.. దారి మళ్లింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: సాంకేతిక పనుల దృష్ట్యా సెప్టెంబరు 2వ తేదీ నుంచి 29వరకు విజయవాడ డివిజన్‌లో పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేయడంతో పాటు దారి మళ్లిస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

✦ పాక్షికంగా రద్దయిన రైళ్లు (విజయవాడ, రామవరప్పాడు మధ్య)07896 మచిలీపట్నం-విజయవాడ, 07769 విజయవాడ-మచిలీపట్నం, 07863 నర్సాపూర్-విజయవాడ, 07866 విజయవాడ-మచిలీపట్నం, 07770 మచిలీపట్నం-విజయవాడ, 07283 విజయవాడ-భీమవరం జంక్షన్, 07870 మచిలీపట్నం-విజయవాడ, 07861 విజయవాడ-నర్సాపూర్. ✦ దారి మళ్లించిన రైళ్లు (వయా విజయవాడ, గుణదల, భీమవరం, నిడదవోలు మీదగా)22643 ఎర్నాకుళం, పాట్నా(సెప్టెంబరు 2,9,16,23 తేదీల్లో), 12756 భావనగర్, కాకినాడపోర్ట్(సెప్టెంబరు 7,14,21,28 తేదీల్లో), 12509 బెంగళూరు, గౌహతి(సెప్టెంబరు 4,6,11,13,18,20,25,27 తేదీల్లో), 11019 ఛత్రపతి శివాజీ టెర్మినస్, భువనేశ్వర్(సెప్టెంబరు 2,4,6,7,9,11,13,14,16,18,20,21,23,25,27,28 తేదీల్లో), 13351 ధన్‌బాద్, అలెప్పి(సెప్టెంబరు 2వ తేదీ నుంచి 29వరకు), 18111 టాటా, యశ్వంత్‌పూర్(సెప్టెంబరు 5,12,19,26తేదీల్లో), 12376 జెసిది, తాంబరం(సెప్టెంబరు 4,11,18,25తేదీల్లో), 22837 హతియ, ఎర్నాకుళం(సెప్టెంబరు 2,9,16,23 తేదీల్లో), 18637 హతియ, బెంగళూరు(సెప్టెంబరు 7,14,21,28 తేదీల్లో), 12835 హతియ, బెంగళూరు(సెప్టెంబరు 3,8,10,15,17,22,24,29), 12889 టాటా, హతియ(సెప్టెంబరు 6,13,20,27 తేదీల్లో).

బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే చర్యలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చర్యలు తప్పవని ఐసీడీఎస్ పీడీ బి.సుజాతరాణి హెచ్చరించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం సీడీపీవోల సమావేశం నిర్వహించారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై బాలికలకు అవగాహన కల్పించాలని సూచించారు. పురపాలక కమిషనర్ ఎం.శ్యామల, డీసీపీవో రాజేశ్, సీడీపీవో టి.కె.వి.లక్ష్మికాంతం తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలి

పాలకోడేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, సౌకర్యాలను మహిళలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా పరిశ్రమల అధికారి మంగపతిరావు సూచించారు. స్థానిక మండల సమాఖ్య భవనంలో మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మూడ్రోజుల శిక్షణ తరగతులను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజరు నాగేంద్ర ప్రసాద్, అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్ మాస్టర్ ట్రైనర్ పి.హేమాద్రి హాజరై వివిధాంశాలపై సూచనలు చేశారు. వ్యాపార మెలకువలు, నిర్వహణ, శక్తి సామర్థ్యాలు, ప్రాజెక్టు తయారీ, ప్రభుత్వ సౌకర్యాలు, రాయితీలపై అవగాహన కల్పించారు. ఐఎల్‌వో శిక్షకులు హేమాద్రి, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

భార్యపై అలిగి.. చేయికోసుకున్న వ్యక్తి

మొగల్తూరు, న్యూస్‌టుడే: భార్యపై అలిగి ఒక వ్యక్తి చేయి మణికట్టుపై బ్లేడుతో కోసుకున్న ఘటన మొగల్తూరులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మొగల్తూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న మహిళకు ఆమె భర్త ఉమాశివకాంత్‌కు మధ్య వివాదం చోటు చేసుకుంది. దీంతో ఉమాశివకాంత్ బ్లేడుతో చేయికోసుకున్నాడు. సమాచారం అందుకున్న అత్యవసర వాహన సిబ్బంది అతడిని నరసాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

తణుకు పురపాలక సంఘం హెచ్చరిక

పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము/ ప్లాట్లు ఎటువంటి అనుమతులూ లేకుండా అనధికారముగా లేఅవుట్ వేసియున్నారు.

క్ర. సం.	అనధికారిక లే-అవుట్ పేరు	విస్తీర్ణము (ఎకరాలలో)	సర్వే నెంబర్	గ్రామము	మండలము
1	పాఠశాల సంఖ్య 3 వెనుక వైపు, ఇరగవరం రోడ్డు, వార్డు 13	0.5	350/1p	తణుకు	తణుకు
2	M D N నగర్, వీరభద్రపురం, వార్డు 15	1.43	42/1B Part, 42/6, 42/7, 42/9A	వీరభద్రపురం	తణుకు
3	M D N నగర్, వీరభద్రపురం, వార్డు 15	1.9	47/1, 47/2, 47/4, 47/5	వీరభద్రపురం	తణుకు
4	రోటరీ నగర్, వీరభద్రపురం, వార్డు 15	3.69	39/1A, 47/1A, 6, 9, 10, 11A, 14	వీరభద్రపురం	తణుకు
5	రోటరీ నగర్, వీరభద్రపురం, వార్డు 15	0.76	40/6,7	వీరభద్రపురం	తణుకు
6	కొండలమ్మ పుంత రోడ్డు, వార్డు 11	3.8	471/4B, 471/6, 472/3, 472/4, 471/7, 471/1	తణుకు	తణుకు
7	ఇరగవరం రోడ్, రెడ్డి మరియు రెడ్డి లే అవుట్ దగ్గర, వార్డు 11	1.3	351	తణుకు	తణుకు
8	ఇరగవరం రోడ్, వాసవి జ్యోతి వృద్ధాశ్రమం దగ్గర, వార్డు 11	1.4	404	తణుకు	తణుకు
9	అజ్జరం రోడ్, వార్డు 7	1.75	593	తణుకు	తణుకు
10	అజ్జరం రోడ్, వార్డు 7	3.75	48 & 60	తణుకు వేమవరం	తణుకు
11	టిడ్కోహౌస్ రోడ్, వార్డు 7	1.25	489	తణుకు	తణుకు

కావున పైన తెలియపరచిన లే అవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు ఈ ప్లాట్లకు అమ్మకము, కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు. మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు. మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించబడవు.

దీనిని గమనించవలసినదిగా విజ్ఞప్తి.

గమనిక:- అనధికారముగా లే అవుట్ వేసి మరియు అమ్మకములు చేయుచున్న స్థల యజమానులు లేదా డెవలపర్లపైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడును.

సం/- **కమిషనర్,** తణుకు పురపాలక సంఘం

తాడేపల్లిగూడెం పురపాలక సంఘం హెచ్చరిక

ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము/ ప్లాట్లు ఎటువంటి అనుమతులూ లేకుండా అనధికారముగా లేఅవుట్ వేసియున్నారు.

క్ర. సం.	అనధికారిక లే-అవుట్ పేరు	విస్తీర్ణము (ఎకరాలలో)	సర్వే నెంబర్	గ్రామము	మండలము
1	--	6.10	198	తాడేపల్లిగూడెం	తాడేపల్లిగూడెం
2	--	2.07	41/1(P)	యాగర్లపల్లి	తాడేపల్లిగూడెం
3	--	1.16	21/1(P)	యాగర్లపల్లి	తాడేపల్లిగూడెం
4	--	1.40	22/3, 25/1B	టి.ఎం.పాడు	తాడేపల్లిగూడెం
5	--	0.81	336/2B(P)& 3B(P)	తాడేపల్లిగూడెం	తాడేపల్లిగూడెం
6	--	0.83	363/1(P),2(P)	తాడేపల్లిగూడెం	తాడేపల్లిగూడెం
7	--	0.81	14/6(P),14/7	దర్భిపర్రు	తాడేపల్లిగూడెం

కావున పైన తెలియపరచిన లే అవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు ఈ ప్లాట్లు అమ్మకము, కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు. మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు. మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించబడవు.

దీనిని గమనించవలసినదిగా విజ్ఞప్తి.

గమనిక:- అనధికారముగా లే అవుట్ వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థల యజమానులు లేదా డెవలపర్లపైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయి.

సం/- **కమిషనర్**
తాడేపల్లిగూడెం పురపాలక సంఘం

వినువీధి సంగతులెన్నో

● పరిశోధనలపై ఆసక్తి పెంచేలా కార్యక్రమాలు ● నేడు జాతీయ అంతరిక్ష దినోత్సవం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: గతేడాది జులై 14న ఇస్రో చంద్రయాన్-3 అంతరిక్ష యాత్ర చేపట్టింది. ఆగస్టు 23న ల్యాండర్‌ను చంద్రుడిపై దింపింది. ఏటా ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం నిర్వహించుకోవాలని కేంద్రం ప్రకటించింది. అంతిమ లక్ష్యం మాత్రం.. అంతరిక్షం వైపు దృష్టి మళ్లేలా ప్రయోగాలు, అవగాహన కల్పించనున్నట్లు జిల్లా సైన్సు అధికారి ఎస్.వి.ఎస్.సోమయాజులు తెలిపారు. ఈ ఏడాది థీమ్ 'చంద్రుని తాకేటప్పుడు జీవితాలను తాకడం: భారతదేశ అంతరిక్ష సాగాలి' అని ఆయన పేర్కొన్నారు.

ఏలూరు: పదోతరగతి విద్యార్థి తయారు చేసిన చంద్రయాన్-3 నమూనా

మార్గదర్శకాలు ఇలా... అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ప్రత్యేక తరగతులతో పాటు ప్రయోగాల కార్యశాలలు నిర్వహించాలని ఎన్‌సీఈఆర్టీ మార్గదర్శకాలు రూపొందించింది. 23న ఆయా పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేకంగా ప్రముఖ వ్యక్తిని ఆహ్వానించి అంతరిక్ష ప్రయోజనాలపై మాట్లాడించాలని సూచించింది. అంతర్జాల తరగతుల కోసం 30 నిమిషాల నిడివితో కూడిన వీడియోను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రసారం చేయనున్నారు. ఇదే వీడియోను ఆయా పాఠశాలలు, కళాశాలల్లో ప్రదర్శించనున్నారు. 'భారత్ ఆన్ ది మూన్' అనే పోర్టల్‌ను రూపొందించారు. దీని నుంచి కావాల్సిన సమాచారం పొందే వీలుంటుంది. అంతరిక్ష సైన్సుపై విద్యార్థుల్లో విజ్ఞానం పెంచేలా క్విజ్ పోటీలు నిర్వహించాలి.

బాల్యం నుంచే అవగాహన

అంతరిక్షంలో విద్యార్థుల్లో బాల్యం నుంచే అవగాహన కల్పించేందుకు ఎన్‌సీఈఆర్టీ తగు మార్గదర్శకాలు రూపొందించింది. ఇందులో ప్రధానోపాధ్యాయులతో పాటు ఆసక్తి ఉన్న అందరూ భాగస్వామ్యం కావాలి. 23న కార్యక్రమాలను రెండు నిమిషాల నిడివితో వీడియో తీసి nationalspaceday24@gmail.com కు నివేదికలను ఈనెల 24 లోగా పంపించాల్సి ఉంటుంది.

- సోమయాజులు, జిల్లా సైన్సు అధికారి, ఏలూరు

ఆసక్తి కల్పించేలా... అంతరిక్ష సాంకేతికత ప్రయోజనాలపై విద్యార్థులు, యువతలో ఆసక్తి పంచేలా విద్యాశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టనున్నాం. లోతైన ప్రయోగాలు చేసేలా విద్యార్థులను ప్రోత్సహించదలిచాం. ఇందుకు ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయులు చొరవ చూపాలి. కార్యక్రమాలు విజయవంతం చేయాలి.

- ఎస్.అబ్రహం, డీఈవో, ఏలూరు

అనుమానం పెనుభూతమై.. భార్య పీక కోసిన భర్త

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అనుమానం పెనుభూతమైంది. భార్య ప్రవర్తన సరిగా లేదని భావించిన భర్త ఆమెపై కక్ష పెంచుకుని బ్లేడుతో పీక కోసి తీవ్రంగా గాయపరిచాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు బీడీ కాలనీకి చెందిన యడ్లపల్లి రవికుమార్, హేమలత దంపతులు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. రవికుమార్ కొంతకాలం నుంచి హేమలతను అనుమానిస్తున్నాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. బుధవారం అర్ధరాత్రి దాటాక హేమలత పీకను బ్లేడుతో కోశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఏలూరు గ్రామీణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు.

అమర వీరుల స్మృతివనం భావితరాలకు స్ఫూర్తి

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: క్విట్ ఇండియా అమరవీరుల స్మృతివనం భావితరాలకు స్ఫూర్తి నిస్తుందని కలెక్టర్ నాగరాణి అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయ సమీప క్విట్ ఇండియా స్తూపం ప్రాంగణంలోని స్మృతివనం చుట్టూ ఫెన్సింగ్, గార్డెనింగ్ అభివృద్ధి పనులను గురువారం ఆమె ప్రారంభించారు. అంతకుముందు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... గాంధీజీ పిలుపు మేరకు భీమవరంలో స్వాతంత్ర్యోద్యమం మహోద్యమంగా సాగిందని గుర్తుచేశారు. క్విట్ ఇండియా ఉద్యమంలో నలుగురు యువ సమరయోధులు అసువులు కావడం జాతి చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అమరవీరుల జ్ఞాపకార్థం పునర్నిర్మాణ కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు కమిటీ సభ్యులు మహాత్ముని ప్రతిమను అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు చెరుకువాడ రంగసాయి, కె.వెంకట్రాజు, బొండా సుబ్బారావు, ఎ.సుబ్రహ్మణ్యం, ఇ.ప్రసాదరాజు పాల్గొన్నారు.

నిర్ణీత గడువు లోపు కంప్యూటరీకరణ పూర్తి

కాళ్ల, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కంప్యూటరీకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోపు వంద శాతం పూర్తి చేయాలని సంయుక్త కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. కోపల్లె పీఏసీసీ గురువారం ఆయన సందర్శించారు. కంప్యూటరీకరణ ప్రక్రియపై అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. సంఘంలోని రైతుల సభ్యత్వం, రుణాలు, ఇన్వెస్ట్‌మెంట్, డిపాజిట్స్ తదితరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని దిశానిర్దేశం చేశారు. సీతఃవోలు చిత్తశుద్ధితో పని చేసి సంఘాల బలోపేతానికి, కంప్యూటరీకరణ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి తహసీల్దారు నాగార్జున, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

వసతి విద్యార్థినులకు బాసట.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థినులకు అధికారులు బాసటగా నిలవాలని సంయుక్త కలెక్టర్ టి. రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థినుల భోజనాన్ని రుచి చూశారు. బాలికలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. వసతిగృహ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట సాంఘిక సంక్షేమశాఖ అధికారి శోభారాణి, వసతిగృహ అధికారులు ఉన్నారు.

ఐటీఐల్లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు

ఉండి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఐటీఐల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐల జిల్లా ప్రధానాధికారి వేగేశ్న శ్రీనివాసరాజు కోరారు. 2024-25 విద్యా సంవత్సరానికి మూడో విడత ప్రవేశానికి **https://iti.ap.gov.in** పోర్టల్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో పరిశీలనానంతరం తగిన రసీదు పొందాలని, 29న నిర్వహించే కౌన్సెలింగ్‌కు ద్రువపత్రాలతో పాటు విధిగా రసీదు వెంట తీసుకురావాలని ఆయన గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -113 రిటైల్ ధర 135 చికెన్ విత్ స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 116, 125, 136 చికెన్ విత్ స్కిన్ - 226 చికెన్ స్కిన్‌లెస్ - 236.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం: డి.నెం. 1-55, రాజ ప్రాసాదము, 4వ అంతస్తు, వింగ్-I, మసీదు బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84 CIN: U67120TG2007PLCO53327,
ఫోన్: 040-41413333, ఫ్యాక్స్: 040-41413301. ఇమెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు విక్రయ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు గల నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్‌కి **శ్రీ వంకదారు సూర్యనారాయణ** నుండి రావల్సిన బకాయి సొమ్ము 31.07.2024 నాటికి రూ.6,54,51,291/- (ఆరు కోట్ల యాభై నాలుగు లక్షల యాభై ఒక్క వేల రెండు వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలను రాబట్టుకునేందుకు దిగువ తెలిపిన తేది మరియు ప్రదేశంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతిపదికన టెండర్ కమ్ వేలం రూపంలో SARFAESI చట్టం లోని నిబంధనల క్రింద దిగువ సంతకందారుచే విక్రయించబడును.

సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం" విధానాన్ని అనుసరిస్తూ షెడ్యూలు ఆస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటనను అధీకృత అధికారి జారీచేశారు. ఇ-వేలం తేది, బిడ్ పారం దాఖలు చివరి తేది, రిజర్వు ధర, ధరావతు, బిడ్ పెంపుదల మొత్తము మరియు ఇ-వేలం సమయం వివరాలు దిగువనిన్వబడినవి:

ఇ-వేలం తేది: 26.09.2024, తనిఖీ తేది మరియు సమయం: 13.09.2024 ఉ.10.00 గం. నుండి సా. 5.00 గం.మధ్య, బిడ్ దాఖలుకు చివరి తేది మరియు సమయం: 25.09.2024 సా. 5.00 గం.కు లేదా ఆలోగా, కనీస బిడ్ పెంపుదల: రూ.1,00,000/-, ఇ-వేలం సమయం: ఐటమ్ నెం.1: ఉ. 11.00 గం. నుండి ఉ. 11.30 గం.వరకు, ఐటమ్ నెం.2 (లాట్): మ. 12.00 గం.నుండి మ. 12.30 గం. వరకు.

★ వేలం ముగింపు సమయానికి ముందు బిడ్ వేయబడినచో, ప్రతిసారి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజ్‌తో ఇ-వేలం సమయం అనగా ఇ-వేలం సమయం ప్రతిసారి 5 నిమిషాలు పొడిగించబడును.

అమ్మకం సమయంలో సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauction.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం"లో పాల్గొనవల్సిందిగా ప్రజానీకం కోరబడుచున్నారు. సర్వీసు ప్రొవైడర్ చిరునామా వివరాలు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించబడవలసిన వ్యక్తి: 1) శ్రీ ధరణి కృష్ణ, కాంటాక్ట్ నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి: 1) dharani.p@c1india.com & 2) andhra@c1india.com

పాల్గొనదలచినవారు/ బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం వివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauction.com మరియు www.paras.org.in/tenders ను అనుసరించవల్సిందిగా విజ్ఞప్తి మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం వగైరా గురించి ఆన్‌లైన్ శిక్షణ కొరకు, వారి బిడ్ పారాల దాఖలు కొరకు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుట కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవల్సిందిగా కోరబడుచున్నారు. పాల్గొనదలచిన వారు ఇఎండి మొత్తాన్ని RTGS/NEFT/పంచ్ స్ట్రాన్స్‌ఫర్ ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క దిగువ తెలిపిన ఇ-వేలం కలెక్షన్ ఖాతాకు జమ చేయవలెను.

ఖాతా నెం.	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాఖ	మిడ్